తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
20 జూన్ 2026
పేజీలు : 08
Follow :



- 530 కోట్ల ప్రాజెక్ట్ పనులు త్వరితం.. ప్రజల రాకపోకలు, సమయం ఆదా
- భూసేకరణ, సమన్వయం పెంచాలి : పీఏసీ చైర్మన్ అరికెపూడి

## మియాపూర్-ఆల్విన్ కాలనీ చౌరస్తా



# ఫ్లై ఓవర్‌ను వేగంగా పూర్తి చేయాలి

శేరిలింగంపల్లి, జూన్ 19 (జనం సాక్షి):

మియాపూర్ చౌరస్తా నుంచి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు 530 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 6 లేన్ బై డైరెక్షనల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ డిమాండ్ చేశారు.

ఈ మేరకు సీఎంసీ కమిషనర్ సృజన, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ తదితరులతో కలిసి శుక్రవారం ఫ్లైఓవర్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌లో 1790 మీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పు ఫ్లైఓవర్‌తో పాటు హాఫీజ్‌పేట్ నుంచి మియాపూర్ వరకు 3 లేన్ యూని డైరెక్షనల్ అండర్‌పాస్, బాచుపల్లి నుంచి ఆల్విన్ చౌరస్తా వరకు 3 లేన్ యూని డైరెక్షనల్ అండర్‌పాస్ నిర్మాణం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన అయిన ఈ ఫ్లైఓవర్ నిర్మాణం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకున్న సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అరికెపూడి స్పష్టం చేశారు. మియాపూర్ నుంచి చందానగర్, ఆఫీస్ పెట్, బాచుపల్లి తదితర ప్రాంతాల ప్రయాణికులకు రాకపోకలు సులభతరం అవుతాయని, వారి విలువైన సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఫ్లైఓవర్ పనుల పురోగతి, భూసేకరణ స్థితి, పెండింగ్ ప్రక్రియలు, వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలను సమీక్షించిన అరికెపూడి, పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎంసీ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ వెంకన్న, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, హెచ్-సిటీ ప్రాజెక్ట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల్లో మనశ్శాంతి ప్రశాంతత

- రాష్ట్ర బిఆర్ఎస్ కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి
- కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం
- హిమాయత్ నగర్ సోమేశ్వర ఆలయంలో కళ్యాణ మహోత్సవం

దేవాలయాల్లో మనశ్శాంతి ప్రశాంతత మానవుల్లో కలుగుతుందని రాష్ట్ర బిఆర్ఎస్ కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంఘర్ మల్లేష్‌లు పేర్కొన్నారు.

లోపలి పేజిలో

## కౌకూర్‌లో మరో నిండు ప్రాణం బలి

### బ్రైట్ వ్యూ జంక్షన్‌లో వృద్ధుడి దుర్మరణం

- నాలుగేళ్లలో 14 మంది మృతి..
- 'మృత్యు కూడలి'గా మారిన జంక్షన్
- శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్



## ఐటీ సంస్థలతో వర్షాకాల సంసిద్ధత, ట్రాఫిక్ నిర్వహణపై సమీక్ష

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సీఎంసీ కమిషనర్ సృజన
- బస్సు సర్వీసులు పెంచి, పీక్ అవర్ ట్రాఫిక్ తగ్గించాలి
- మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి
- సమన్వయంతో సురక్షిత ప్రయాణాలు

లోపలి పేజిలో



## ప్లాస్టిక్ నిబంధనల ఉల్లంఘనపై చర్యలు

- చేవెళ్లలో ప్రత్యేక తనిఖీలు.. 8 వ్యాపార సంస్థలకు జరిమానా
- రూ.36,500 జరిమానా నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం

లోపలి పేజిలో

## ఆషాఢ బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు షురూ

- జులై 19న ఘటాల ఊరేగింపు, ఆగస్టు 2నపి బోనాల సమర్పణ, 3న రంగం...

సికింద్రాబాద్, జూన్ 19 (జనంసాక్షి): సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో నిర్వహించే ఆషాఢ మాస బోనాల ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది బోనాల ఉత్సవాల షెడ్యూల్‌ను తెలియజేస్తూ ఆలయ కార్యనిర్వహణా ధికారి (ఈఓ) మనోహర్ రెడ్డి, ఆలయ పండితుల సమక్షంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు అధికారిక లేఖను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, జులై 19వ తేదీన ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. అనంతరం ఆగస్టు 2వ తేదీన భక్తులు అమ్మవారికి సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించనున్నారు. ఆగస్టు 3వ తేదీన భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే రంగం (భవిష్యవాణి) కార్యక్రమం నిర్వహించబడుతుంది. ప్రతి సంవత్సరం



లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఈ ఉత్సవాలకు సంబంధించి ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.

### మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా

# మెగా ఇంటీరియర్ డిజైన్ షో ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 19 (జనంసాక్షి)** : ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్, నిర్మాణ రంగాలలో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక ద్వైవార్షిక ప్రదర్శన 'ఐఐఐడీ షోకేస్ ఇన్‌సైడర్ ఎక్స్ 2026'ను నగరంలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కేవలం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటి మాత్రమే కాదని, అవకాశాలు, జీవనశైలి, ఆవిష్కరణలు కలిసే ఒక గ్లోబల్ గమ్యస్థానంగా ఎదుగుతుందన్నారు. ఐఐఐడీ షోకేస్ అనేది సరికొత్త ఇంటీరియర్ ఉత్పత్తులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, గ్లోబల్ డిజైన్ ట్రెండ్‌లను ఒకే చోటకు తెచ్చే ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ఒక ఆర్కిటెక్ట్‌గా, ఒక ఎమ్మెల్యేగా నిర్మాణ రంగ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న తోటి నిపుణుల మధ్య ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రదర్శన సరికొత్త ఉత్పత్తులు, సాంకేతికతలు, డిజైన్ ఆవిష్కరణలను ఒకే చోటకు చేర్చి, ఈ పరిశ్రమ ఎటువైపు పయనిస్తోందో తెలియజేసే ఒక సమగ్రమైన విజన్‌ను అందిస్తుందన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ ప్రెసిడెంట్ ఆర్కిటెక్ట్ జిగ్నేష్ మోడీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పదకొండు వేల మందికి పైగా ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు, పరిశ్రమ నిపుణులను ఒకే చోటకు చేర్చే దేశంలో అగ్రగామి డిజైన్ సంస్థలలో ఐఐఐడీ ఒకటన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ హైదరాబాద్ రీజినల్ చాప్టర్ చైర్‌పర్సన్ ఆర్కిటెక్ట్ ఎన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు మనందరికి ఎంతో గర్వకారణమైన రోజన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ - హైదరాబాద్ రీజనల్ చాప్టర్ (ఐఐఐడీ హెచ్ఆర్సీ) ఆధ్వర్యంలో ఈనెల 21 వరకు జరగనున్న ఈ మూడు రోజుల ప్రదర్శనలో భారతీయ డిజైన్, సరికొత్త సాంకేతికతలను చాటి చెప్తూ 150 పైగా ఎగ్జిబిటర్లు, 300 పైగా ప్రముఖ బ్రాండ్లు పాల్గొంటున్నాయి. ఈ ప్రదర్శన మూడు రోజుల పాటు ప్రతి రోజూ ఉదయం పది నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు సందర్శకుల కోసం తెరిచి ఉంటుంది.

## డాక్టర్ 'గుళ్ళపల్లి'కి ప్రతిష్టాత్మక అవార్డు



**హైదరాబాద్, జూన్ 19 (జనంసాక్షి)** : ఆరోగ్య రంగంలో అసమాన సేవలకు గుర్తింపుగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావుకు ప్రతిష్టాత్మక 'సంతోక్‌బా హ్యూమానిటేరియన్ అవార్డు 2026' ప్రదానం చేశారు. శ్రీ రామకృష్ణ నాలెడ్జ్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని గుజరాత్‌లో జరిగిన ఒక వేడుకలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్; గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ; కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రావు మాట్లాడుతూ 'వ్యక్తిగతంగా నేను నమ్మిన కరుణ, సేవ, ప్రజల జీవితాలను మెరుగుపరచాలనే నిబద్ధతకు ప్రతీకగా నిలిచే ఈ అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నాను. నాణ్యమైన కంటి సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసిన ఎందరో వ్యక్తులు, సంస్థల తరపున నేను దీనిని స్వీకరిస్తున్నాను. గోవింద్ ధోలాకియా, ఎస్ఆర్కే నుంచి మా బృందం ఎంతో నేర్చుకుంటుందని' తెలిపారు. ధోలాకియా మాట్లాడుతూ ఈ ఏడాది అవార్డు గ్రహీతలు లక్షలాది మంది జీవితాలను ఎలా ప్రభావితం చేయవచ్చో నిరూపించారన్నారు. శ్రీరామకృష్ణ ఎక్స్‌పోర్ట్స్ సామాజిక సేవా విభాగానికి చెందిన 'శ్రీరామకృష్ణ నాలెడ్జ్ ఫౌండేషన్' వ్యవస్థాపక చైర్మన్ గోవింద్ ధోలాకియా 2006లో ఈ 'సంతోక్‌బా హ్యూమానిటేరియన్ అవార్డుల'ను ప్రారంభించారు. రెండు దశాబ్దాలుగా గోవింద్ ధోలాకియా మాతృమూర్తి సంతోక్‌బా నిస్వార్థ సేవలను చాటి చెప్పేలా సమాజం కోసం నిస్వార్థంగా సేవ చేస్తూ, మార్పునకు కారణమైన నాయకులను ఈ అవార్డుతో సత్కరిస్తున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో కూడిన ఒక స్వతంత్ర జ్యూరీ ఈ అవార్డు గ్రహీతలను ఎంపిక చేస్తుంది.

## ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా కొర్ర లక్‌పతి నాయక్



**రంగారెడ్డి (జనంసాక్షి)** : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఐఏఎస్ జారీచేసిన ఉత్తర్వుల మేరకు గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్‌పతి నాయక్‌ని ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం--1995 ప్రకారం ఏర్పాటైన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీకి ప్రభుత్వేతర సభ్యునిగా నియమించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అట్రాసిటీ కేసులను పర్యవేక్షించడం, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలను సమీక్షించడం, ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే కమిటీ సమావేశాల్లో పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఈ కమిటీ ప్రధాన బాధ్యతలు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గిరిజన, దళిత వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న కొర్ర లక్‌పతి నాయక్ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ఈ నియామకం చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొర్ర లక్‌పతి నాయక్ మాట్లాడుతూ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, గిరిజనులు, దళితుల సమస్యలను కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ నియామకంపై గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ కొర్ర లక్‌పతి నాయక్‌కి అభినందనలు తెలిపారు.

## బాబానగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**కాప్రా, జూన్ 19 (జనంసాక్షి)** : నాచారం డివిజన్ బాబానగర్ కాలనీలో అక్రమంగా నడిపిస్తున్న స్క్రాప్ షాపు వల్ల ఇక్కడి ప్రజలు తీవ్ర శబ్ద కాలుష్యము వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో శుక్రవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కాలనీ వాసులతో కలిసి మల్కాజ్గిరి మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబా నగర్ బస్తీవాసులు మనోజ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

# నిజాయితీ, వృత్తి నైపుణ్యమే ఫారెస్టు అధికారుల గుర్తింపు

**తెలంగాణ పీసీసీఎఫ్ డాక్టర్ సి. సువర్ణ**
**ఫారెస్టు అకాడమీలో 12వ బ్యాచ్ ఎఫ్ఆర్ఓల ట్రైనింగ్ షురూ**




**హైదరాబాద్ (జనంసాక్షి)** : తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ (టీఎస్ఎఫ్ఏ)దూలపల్లిలో 12వ బ్యాచ్ అటవీ క్షేత్రస్థాయి అధికారుల (ఎఫ్ఆర్వో) ప్రవేశ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. 18 నెలల పాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమంలో ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన 58 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు. అటవీ నిర్వహణ, జీవవైవిధ్య పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా భవిష్యత్ అటవీ అధికారులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రధాన అటవీ సంరక్షణాధికారిణి (హెచ్ఓఎఫ్ఎఫ్) డాక్టర్ సి. సువర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీ అధికారులు దేశ అటవీ సంపదకు, సహజ వనరులకు తొలి కాపలాదారులని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ప్రకృతి సంపదను అందించడంలో అటవీ అధికారుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. తమ విధుల్లో నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యం, ప్రజాసేవా దృక్పథం ప్రతిబింబించాలని శిక్షణార్థులకు సూచించారు. అటవీ సంరక్షణ మాత్రమే కాకుండా జీవవైవిధ్య పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ చట్టాల అమలు, పర్యావరణ పరిరక్షణ, స్థానిక సమాజాలతో సమన్వయం వంటి బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. అటవీ రంగంలో వస్తున్న కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దేశంలో అటవీ సంపద పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత కాపాడడంలో శిక్షణ పొందిన, అంకితభావం కలిగిన అధికారులు కీలక పాత్ర పోషిస్తారని ఆమె తెలిపారు. తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ ప్రియాంకా వర్గీస్ మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాలను అర్థం చేసుకుంటూ అటవీ సంరక్షణలో ముందుండే సమర్థ అధికారులను తీర్చిదిద్దడమే అకాడమీ లక్ష్యమని చెప్పారు. 18 నెలల శిక్షణ కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని అటవీ వ్యవస్థలు, జీవవైవిధ్యం, క్షేత్రస్థాయి పరిపాలన, సంరక్షణ పద్ధతులపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని శిక్షణార్థులకు సూచించారు. నేటి అటవీ పరిపాలనలో శాస్త్రీయ పరిజ్ఞానం, క్షేత్రస్థాయి అనుభవం, నాయకత్వ లక్షణాలు, ప్రజలతో సమన్వయం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు సాంకేతికత, ఆవిష్కరణలను స్వీకరించి పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఆధునిక కాలంలో అటవీ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే నైపుణ్యాలు పెంపొందుతాయని ఆమె తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అటవీ పరిపాలన, అటవీ నిర్వహణ, వన్యప్రాణి సంరక్షణ, అటవీ నేరాల నివారణ, జీవవైవిధ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, స్థానికంగా నివసించే వర్గాల ఆధారిత అటవీ నిర్వహణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ అందించనున్నారు. అటవీ సంపద సంరక్షణతో పాటు అటవీ ప్రాంతాలపై ఆధారపడే ప్రజల అవసరాలను సమన్వయం చేసుకుంటూ పనిచేసే సమర్థ అధికారులను తయారు చేయడమే దీని ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ప్రధాన అటవీ సంరక్షణాధికారి (పరిపాలన) డాక్టర్ ఎస్.జె. ఆశా కూడా శిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అటవీ సేవల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ ప్రాధాన్యంపై ఆమె పలు సూచనలు చేశారు. అనంతరం శిక్షణార్థులు, సీనియర్ అటవీ అధికారుల మధ్య పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించారు. అటవీ సేవల్లో ఉన్న అవకాశాలు, బాధ్యతలు, సవాళ్లపై అధికారులు శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణార్థులు తమ తమ రాష్ట్రాల్లోని వివిధ అటవీ విభాగాల్లో విధులు నిర్వహించనున్నారు. అటవీ సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ, వన్యప్రాణి నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో వారు కీలక పాత్ర పోషించనున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్, కోర్స్ డైరెక్టర్ జి.బి. రేఖాభాను, అదనపు కోర్స్ డైరెక్టర్ సాహు, అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ భూమా కున్వర్, అధ్యాపకులు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

### వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా

# ముందస్తు చర్యలు చేపట్టాలి

### వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (జనంసాక్షి) :** వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం నాచారం సర్కిల్ మల్లాపూర్ వార్డ్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ, నాలాల శుభ్రత, రోడ్ల మరమ్మతులు, నీటి నిల్వలు, విద్యుత్ సరఫరా, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, వర్షాల కారణంగా తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని వర్షాకాల సన్నద్ధతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీ నిత్యానంద్ , ఈ ఈ రమేశ్ బాబు , వాటర్ వర్క్స్ డీజీఎం వేణుగోపాల్ ,హైడ్రా అధికారులు ,అన్ని శాఖల అధికారులు బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ , బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు




**జవహర్ నగర్, జూన్ 19 (జనంసాక్షి):** జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, రాహుల్ గాంధీ దీర్ఘాయుష్షుతో పాటు ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సదానంద్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, కుతాడి సాయి, జమాల్‌పూర్ నవీన్, మనోహర్ రెడ్డి, కృష్ణ గౌడ్, వెంకటేష్ గౌడ్, సుబ్రహ్మణ్యం, కైత రాజు, గజ్వేల్ శంకర్, అబ్బాగోని రాజు, అనంతలక్ష్మి, రజిత, సరిత, గండి సునీత, సుగుణ, జోగి సునీత, లత, పోలాస్ కిరణ్, బాలకృష్ణ, దుర్గేష్, రమేష్ చారి, గడ్డం శ్రీను, దయాకర్ చారి, శామ్యూల్, సాయి విజయ్, శ్రీదేవి, మల్లేష్, గౌతమి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, యువతకు అవకాశాల కల్పన, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ కార్యకర్తలు ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.


### పగలు వెలుగుతున్న స్ట్రీట్ లైట్లు..

# విద్యుత్ వృథాపై ప్రజాగ్రహం

**తాండూరు, జూన్ 19 (జనంసాక్షి)**

విద్యుత్ పొదుపు చేయాలని ప్రభుత్వం ఒకవైపు ప్రచారం చేస్తుంటే, తాండూరు పట్టణంలో మాత్రం పగలు కూడా వీధి దీపాలు వెలుగుతూ విద్యుత్ వృథా అవుతోంది. దీనిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాండూర్ మున్సిపల్ పరిధిలోని వార్డు నంబర్ 17, 18 సహా పలు ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా పగలు, రాత్రి తేడా లేకుండా స్ట్రీట్ లైట్లు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగటిపూట సూర్యుడి వెలుగు ఉన్నప్పటికీ వీధి దీపాలు ఆర్పకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.





**ప్రజల ఆరోపణలు**



విద్యుత్ పొదుపు కేవలం మాటలకే పరిమితమైంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతోంది. సూర్యుడు వెలుగు ఇస్తున్నప్పుడు స్ట్రీట్ లైట్లు ఎందుకు వెలుగుతున్నాయి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సీపీఐ తాండూర్ టౌన్ సెక్రటరీ ఎండి మునీర్ అహ్మద్ స్పందించారు. పట్టణంలో విద్యుత్ వృథా యథేచ్ఛగా కొనసాగుతోంది. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాలను పగటిపూట ఆర్పేలా చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో విద్యుత్ వృథా కొనసాగి ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది" అని ఆయన డిమాండ్ చేశారు. అధికారుల స్పందన కోసం ఎదురుచూపు...ప్రజల ఫిర్యాదుల నేపథ్యంలో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, ఆటోమేటిక్ సెన్సార్లు ఏర్పాటు చేయడం లేదా సిబ్బందితో పర్యవేక్షించి విద్యుత్ వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## ఘనంగా యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నిజాంపేట్, జూన్ 19 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్ వర్గంలో భారతీయ యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు భారతదేశమే తన కుటుంబంగా భావిస్తూ, దేశ అభివృద్ధి కోసం వారసత్వంలో పెద్దలు దేశం కోసం తమ జీవితాలను అంకితం చేసిన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తు బావితరాలకు నాయకుడు గా రాహుల్ గాంధీ . మంచితనం తన కులంగా, త్యాగం తన మతంగా భావిస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్న భావి భారత ప్రధాని, యువనేత రాహుల్ గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలుచోట్ల ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. నమస్తే అన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో, బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, బుయ్యని శివ కుమార్, డీసీసీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.

## శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ కోతలు

### వినియోగదారులు సహకరించాలి : ఏఈ శ్రీనివాస్



**జవహర్‌నగర్, జూన్ 19 (జనంసాక్షి):** చెట్ల కొమ్మల కత్తిరింపు, విద్యుత్ లైన్ల మరమ్మత్తు పనుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని యాప్రాల్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 33 కేవీ యాప్రాల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ బార్షిపేట ఫీడర్‌లో నిర్వహణ పనుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సామల లక్ష్మి నగర్, విల్లా స్ప్రింగ్, వెంకుస్ ఎస్టేట్, గృహతార, ప్రియదర్శిని, గ్రీన్‌వుడ్ ఎస్టేట్, ఓం శ్రీ, ఫార్చ్యూన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అలాగే 33 కేవీ జనప్రియ సబ్‌స్టేషన్ నుంచి వెలువడే 11 కేవీ కౌకూర్ ఫీడర్‌లో మరమ్మత్తు పనుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సామల లక్ష్మి కాలనీ, ప్రశాంత్ విహార్, ధరణి ఎన్‌క్లేవ్, మల్లారెడ్డి కాలనీ, హరిజన్ బస్తీ, కుమార్ బస్తీ, రెడ్డి కాలనీ, జేకే ఆర్కేడ్, జనప్రియ, విల్లా ఆర్చిడ్, సురభి ఎన్‌క్లేవ్, శ్రీరాం కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ చేపడుతున్న నిర్వహణ పనులకు వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ కోరారు.

### తాండూర్‌లో మూడురోజుల పాటు

## ఆధ్యాత్మిక ఉత్సవాలు

**యాలాల, జూన్ 19(జనంసాక్షి) :** తాండూరు పట్టణం ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో ఈ నెల 20 నుండి 22 వరకు సద్గురు శ్రీ నిత్య సుద్ధానందగిరి స్వామి వారి పంచమ ఆరాధన మహోత్సవం, 230వ శ్రీ విష్ణు సహస్రనామ మహా యజ్ఞములతో పాటు గీతా సత్సంగ్ సేవా సమితి 17వ వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి. శ్రీ గీతాసత్సంగ్ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో తొలిరోజు ఉదయం డా.ఏ. భాస్కర్ యోగి, సాయంత్రం బ్రహ్మశ్రీ కాకునూరి సూర్యనారాయణ మూర్తి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు. 21వ తేదీ సాయంత్రం మౌనిక సుంకర ప్రవచనం ఉంటుంది.మూడు రోజుల పాటు విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు, సత్సంగాలు నిర్వహిస్తారు. ప్రతిరోజు అఖండ విష్ణు సహస్రనామ పారయణం నిర్వహిస్తారు.తాండూర్ ఆర్యవైశ్య సంఘం వారి సౌజన్యంతో జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

## సర్పంచ్ బండ లక్ష్మి నరసింహతో కలిసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్‌పల్లి, జూన్ 19 (జనంసాక్షి) :** చేవెళ్ల నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే యాదయ్య పేర్కొన్నారు. శంకర్పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలో రూ. 5.50 కోట్లతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు.ఎన్నికల హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు పేదలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.



కార్యక్రమంలో సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ,ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొల్లారం వెంకటరెడ్డి, పి సీసీ కార్యవర్గ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, శ్రీనివాస్,జంగారెడ్డి, మల్లారెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ రంగారెడ్డి జిల్లా సభ్యులుగా బేగరి రాజు నియామకం

## నియామక పత్రం అందజేసిన రంగారెడ్డి జిల్లా షెడ్యూల్,కులాల అభివృద్ధి శాఖ సూపరిండెంట్ శ్రీ యన్ చంద్ర శేఖర్



**మొయినాబాద్ (జనంసాక్షి) :** నాడు సురంగల్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నేడు రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా బేగరి రాజును రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నియమించడం జరిగింది. గత 15 సంవత్సరాలుగా ఎస్సీ,ఎస్టీ విద్య, వైద్యం సమస్యలు పరిష్కారం చేయాలని ప్రజల అభివృద్ధి చెందాలని బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతికై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి లోబడి రాజ్యాంగం ప్రకారం రావలసిన హక్కుల కోసం పోరాటం చేసి అనేక సమస్యలను పరిష్కారం చేసినటువంటి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజును గుర్తించి మొయినాబాద్ మండలం సురంగల్ గ్రామానికి చెందిన బేగరి రాజు ను రంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని బేగరి రాజు పేర్కొన్నారు ఈ సందర్భంగా తను చేసిన సేవలను గుర్తించి ఎస్సీ,ఎస్టీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యునిగా నియమించినందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి అధికారులకి సహకరించిన అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూముల సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్19(జనంసాక్షి) :** శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల కు అవసరమైన మౌలిక వసతులు, రోడ్డు అనుసంధానంపై అధికారులతో సమీక్షించారు. స్కూల్‌కు వెళ్లే అప్రోచ్ రోడ్డు సమస్యపై స్థానిక రైతులతో ఎమ్మెల్యే నేరుగా చర్చించి, భూములు కోల్పోయే రైతులకు ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమి కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు గడ్డం శేఖర్ యాదవ్, నేతలు చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, నీళ్ళ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ మినార్ మసీదులో ఉచిత నేత్ర పరీక్షా శిబిరం ఘన విజయం



**ఉప్పల్, జూన్ 19 (జనంసాక్షి) :** సమాజ సేవలో భాగంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఏక్ మినార్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో హబ్సిగూడలోని నియో విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్షా శిబిరం ఘన విజయాన్ని సాధించింది. మసీదు ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు విశేష స్పందన కనబరిచి పెద్ద సంఖ్యలో హాజరై కంటి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, టెలివిజన్ల వినియోగం పెరగడం, కాలుష్య ప్రభావం వంటి కారణాలతో కంటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉచితంగా నేత్ర వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ప్రార్థనల కోసం మసీదుకు వచ్చిన భక్తులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు, వృద్ధులు, యువకులు కూడా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# కొనసాగుతున్న లైవ్ అథెంటిఫికేషన్

**అంబర్పేట్, జూన్ 19 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలలో వృద్ధాప్య పెన్షన్ ఒకటి, ఈ పథకం కొనసాగింపు కోసం లబ్ధిదారులు లైవ్ అతంటిఫికేషన్ చేసుకోవాలని, అంబర్పేట్ ఉపతాహసిల్దార్ బలరాం తెలిపారుతెలిపారు. ఈ లైవ్ అతంటిఫికేషన్ గడువు ఈ నెల 15 వరకు ముగిసింది,కానీ మొత్తం లబ్ధిదారులు 19279 లకు గాను ఈరోజు వరకు దాదాపు 12,000 మంది లైఫ్ అతంటిఫికేషన్ చేయించుకున్నారు. మిగిలిన వారి కోసం ఈనెల 22 వరకు పొడిగించారు. లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని కోరారు. పెన్షన్ దారుల సౌకర్యం కోసం ఈ ఆదివారం కూడా మండల తహసిల్దార్ కార్యాలయం తెరిచే ఉంటుందని తెలిపారు. కొత్త పెన్షన్ల కోసం అర్జీదారులు కూడా అర్జీలు పెట్టుకోవచ్చని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు రాజకీయాలకతీతంగా సహకారం అందించాలి

**ఎంపీడీవో సృజన సాహితి**



**మోమిన్‌పేట, జూన్ 19 (జనంసాక్షి) :** గ్రామాభివృద్ధి కి ప్రతి ఒక్కరు సహకరించాలి అని ఎంపీడీవో సృజన సాహిత్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు మోమిన్ పెట మండల పరిధిలోని టేకులపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మహిళా స్త్రీ శక్తి భవన నిర్మాణానికి సర్పంచ్ బండ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రజాప్రతినిధులు, అధికారుల బాధ్యత మాత్రమే కాదు గ్రామస్తులందరి భాగస్వామ్యం ఉంటేనే అది పరిపూర్ణమవుతుంది అని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం ద్వారా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. 10 లక్షల నిధులతో మహిళా స్త్రీ శక్తి భవన నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి మనం అందించాల్సిన ముఖ్యమైన పనులు పారిశుధ్యం ఆరోగ్యం విషయం లో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన ప్రాథమిక బాధ్యత. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.గ్రామ పంచాయతీకి సకాలంలో ఇంటి పన్ను మరియు ఇతర పన్నులను చెల్లించడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందుతాయి. పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామాల్లో నాటిన మొక్కలను సంరక్షించి, పచ్చదనాన్ని పెంపొందించాలి.తాగునీటిని వృథా చేయకుండా, ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టాలి. గ్రామ సభలలో పాల్గొని, గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సత్వర పరిష్కారాలు లభిస్తాయి అని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు మా గ్రామ అభివృద్ధికి సహకరించాలని, అధిక నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. మ గ్రామానికి ముఖ్యంగా నీటి వసతి. విద్యుత్ సరఫరా. పారిశుద్ధ పనులకు, పంచాయతీలకు కేటాయించి నిధులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అస్లాం, పంచాయతీ కార్యదర్శి మాధవి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు నీలి శ్రీనివాస్, ప్రసాద్ కుమార్, ప్రకాష్, కవిత, ప్రధానోపాధ్యాయుడు శంకర్, కారోబార్ నర్సిములు, గ్రామస్తులు నర్సింలు, ముసలయ్య రామచంద్రయ్య, నర్సింలు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్



**కేశంపేట, జూన్ 19 (జనంసాక్షి ) :** గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని బోదునంపల్లి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ మహమ్మద్ భారీ తో కలిసి నూతన సింగిల్ ఫేజ్ బోర్ మోటార్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ.. గ్రామంలో మంచినీటి కొరతను తీర్చేందుకు డీఎంఎఫ్టి నిధులు రెండు లక్షల రూపాయల నిధులతో మంజూరైన మూడు సింగిల్ ఫేస్ మోటార్లను వివిధ వార్డుల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామంలో మంచినీటి కొరతను తీర్చేందుకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు సర్పంచ్ తో పాటు, గ్రామ పంచాయితీ పాలకవర్గం, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, ఉప సర్పంచ్ హరీష్ రెడ్డి, వార్డు సభ్యులు ఎదిరే బీరప్ప, పిప్పళ్ళ నరేందర్ , గ్రామస్తులు మెయిల్ గిరి యాదగిరి, ఎదిరే వెంకటేష్, పి. వెంకటయ్య, ఇమ్మిడి తిరుపతయ్య, పిప్పళ్ళ అశోక్ , ఏదిరే తిరుపతయ్య పాల్గొన్నారు.

# పేద పిల్లలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అడ్డుకోవడమే ప్రతిపక్షాల లక్ష్యమా?

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, వెదిరే హనుమంత్ రెడ్డి మండిపాటు



**ఇబ్రహీంపట్నం, జూన్ 19 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' విద్యా విధానంపై ప్రతిపక్షాలు చౌకబారు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. శుక్రవారం ఆరుట్ల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు నూకం బాలరాజు, చిందం శ్రీశైలంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధనవంతుల పిల్లలకు సమానంగా పేద విద్యార్థులకు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉచిత కార్పొరేట్ విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్రంలోనే మొట్టమొదటి పబ్లిక్ స్కూల్‌ను ఆరుట్లలో ప్రారంభించామని గుర్తుచేశారు. పేద పిల్లలు ఉన్నత చదువులు చదవడం ఇష్టం లేని కొందరు నాయకులు, భవిష్యత్తులో తమకు రాజకీయ పుట్టగతులు ఉండవనే భయంతోనే అవినీతి అంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అనుమానాలు ఉంటే స్కూల్ వద్దకు వెళ్లి అక్కడి పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులను అడిగి వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిల చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కూల్‌ను ఆరుట్లకు మంజూరు చేశారని తెలిపారు. ఇంటర్నేషనల్ స్కూళ్లకు దీటుగా డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ల్యాబ్‌లు, లైబ్రరీ, క్రీడాప్రాంగణం, భోజనశాల వంటి సదుపాయాలను ఎలాంటి కాంట్రాక్టర్లు లేకుండా కేవలం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారానే పారదర్శకంగా నిర్మించారని స్పష్టం చేశారు. కమిటీ ఖాతాల నుంచే నిధులు ఖర్చయ్యాయని, పనులు చేసి లబ్ధి పొందింది ప్రతిపక్ష పార్టీల వారేనని.. మళ్లీ వారే అవినీతి అనడం విడ్డూరంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ విద్యను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని, స్థానిక మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎన్నడూ పాఠశాలల అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. గతంలో బాయ్స్ హైస్కూల్ భవనాన్ని మంచిరెడ్డి తిరస్కరిస్తే, గ్రామంలోని పెద్దలు, యువకులు జేఏసీగా ఏర్పడి ప్రొఫెసర్ కోదండరాం చొరవతో అప్పటి మంత్రి కడియం శ్రీహరి ద్వారా నిధులు మంజూరు చేయించుకున్నారని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరుట్ల గ్రామ అభివృద్ధికి ఇప్పటివరకు రూ. 4 కోట్ల పైచిలుకు నిధులు కేటాయించారని నేతలు తెలిపారు. బుగ్గ ఆలయ అభివృద్ధి, వెంకటేశ్వర కాలనీ, బీరప్ప గుడి వద్ద సీసీ రోడ్లు, ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి నిధులు ఇచ్చారన్నారు. తాజాగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్ల కోసం రూ. 50 లక్షలు మంజూరు చేస్తే, కొందరు కాంట్రాక్టర్‌ను బెదిరిస్తూ పనులను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రతిపక్ష సర్పంచ్‌లకు కనీస గౌరవం ఇవ్వకుండా బెదిరించి పార్టీలో చేర్చుకున్నారని.. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీలకతీతంగా అందరికీ విలువనిస్తూ నిధులు ఇస్తున్నారని కొనియాడారు.

# తాటిపర్తి ప్రగతి బాట.. రూ. 6.65 కోట్లతో గ్రామానికి మహర్దశ

## సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో టీజీఐఐసీ నిధుల పనుల పరిశీలన




**యాచారం, జూన్ 19, (జనం సాక్షి) :** గ్రామ సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ గారి ప్రత్యేక చొరవతో తాటిపర్తి గ్రామ రూపురేఖలు మారనున్నాయి. టీజీఐఐసీ నుండి గ్రామానికి రూ. 6 కోట్ల 65 లక్షల భారీ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులనుశు క్రవారం సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజనీర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో పనుల నిర్వహణకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించిన అనంతరం అసిస్టెంట్ ఇంజనీర్ మాట్లాడుతూ, బుధవారం నుండి ఈ పనులన్నింటినీ అధికారికంగా ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మౌలిక వసతుల కొరతను అధిగమించడానికి అధికారులకు స్థానిక అవసరాలపై నివేదికలు ఇచ్చామని, నిరంతర పర్యవేక్షణతోనే ఈ రూ. 6.65 కోట్ల నిధులు మంజూరయ్యాయని సర్పంచ్ తెలిపారు. తాటిపర్తిని ఒక మోడల్ గ్రామంగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నిధులతో గ్రామానికి సర్వాంగ సుందరమైన రూపం వస్తుందని, ముఖ్యంగా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మరియు బురద రోడ్ల స్థానంలో కొత్త సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. పాలన సౌలభ్యం కోసం సరికొత్త గ్రామ పంచాయతీ భవనాన్ని కూడా నిర్మిస్తున్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని యాదవ సంఘం భవనం, ముదిరాజ్ సంఘం భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు పేద ప్రజల శుభకార్యాల కోసం మినీ ఫంక్షన్ హాల్, మూగజీవాల రక్షణ కోసం వెటర్నటీ హాస్పిటల్, మరియు ప్రభుత్వ పాఠశాల పిల్లల కోసం మోడరన్ కిచెన్ భవనాన్ని నిర్మించనున్నారు. నాణ్యతపై ప్రత్యేక నిఘా: ప్రజల సొమ్ము ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులను గడువులోగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నిరంతరం పర్యవేక్షిస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు

# విద్యతోనే బంగారు భవిష్యత్తు : సర్పంచ్ భాస్కర్ గౌడ్



**కేశంపేట, జూన్ 19 (జనం సాక్షి ) :** విద్యతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని సర్పంచ్ సి.భాస్కర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ, ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్కూల్ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ భాస్కర్ గౌడ్ హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. తరగతి గదిలో విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులతోపాటు గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు కరుణాకర్ గౌడ్, రవి, కృష్ణారెడ్డి, నిర్మల, లత, రజిత, నవనీత, సులోచన, నాయకులు దిద్దెల ముత్యాలు, చంద్రయ్య, రాజేందర్, ఖాజా పాషా, మల్లేష్ పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండ

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జూన్ 19(జనంసాక్షి) :** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 94 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 33,00,000/- విలువ గల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. తాండూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, వైద్య ఖర్చుల భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సీఎం ఆర్ఎఫ్ ద్వారా చేయూతనిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, ఎలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మనోహర్ అన్న మాట అమృతం

## పిల్లల భవిష్యత్తుపై అన్న భరోసా



**తాండూరు జూన్ 19(జనంసాక్షి) :** స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యార్థులతో ముచ్చటించారు. పిల్లల్ని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం. అందుకే ముందు బాగా తినాలి. కడుపు నిండా భోజనం చేసి, మంచిగా చదువుకోవాలి. మీరంతా బాగా చదివి మంచి స్థాయికి రావాలి. మీ తల్లిదండ్రులకు, ఈ ఊరికి పేరు తేవాలి" అని పిల్లలకు సూచించారు. ఉపాధ్యాయులతో కూడా మాట్లాడిన మనోహర్ అన్న, పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలని, చదువుతో పాటు క్రమశిక్షణ, విలువలు నేర్పించాలని కోరారు. ఆయన మాటలకు స్పందించిన విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రామంతపూర్ పెద్దచెరువు పునరుద్ధరణ పనులకు శ్రీకారం



**ఉప్పల్, జూన్ 19 (జనంసాక్షి) :** నగరంలోని చెరువుల సంరక్షణ, పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తూ హైడ్రా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతపూర్ పెద్దచెరువు పునరుద్ధరణ పనులను హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ భూమిపూజ చేసి ప్రారంభించారు. నగరాభివృద్ధి పేరుతో క్రమంగా ఆక్రమణలకు గురై తన అసలు స్వరూపాన్ని కోల్పోతున్న చెరువులను రక్షించి, భవిష్యత్ తరాలకు విలువైన నీటి వనరులను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. హైడ్రా ఇప్పటికే తొలి దశలో ఆరు చెరువుల పునరుద్ధరణ పనులను పూర్తి చేయగా, ప్రస్తుతం రెండో దశలో మరో 14 చెరువుల అభివృద్ధి, పరిరక్షణ కార్యక్రమాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే రామంతపూర్ పెద్దచెరువును సమగ్రంగా అభివృద్ధి చేసి, సహజ నీటి నిల్వ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి.



## మేతలో యూరియా కలిపి పరారైనా కార్మికులు

**8 ఆవులు మృతి**

**మూగజీవాల మరణంతో కన్నీటి పర్యంతమైన రైతు రఘునందన్**

**బాధిత రైతుకు ప్రభుత్వం అండగా నిలవాలి :**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**జనంసాక్షి (కొత్తూరు) :** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడకు రైతు రఘునందన్ కు చెందిన 08 ఆవుల మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు.షెడ్ లో బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పనిచేస్తున్నారు.బుధవారం రాత్రి వారు ముర్కుల దాన మరియు పత్తి చెక్కలో అత్యంత నిర్లక్ష్యంగా యూరియా కలిపి, అక్కడి నుండి పరారయ్యారు. శుక్రవారం ఉదయం దానాలో యూరియా కలిసిన సంగతి గమనించని యజమాని రఘునందన్ ఎప్పటిలాగే ఆవులకు ఆ మేతను వేశాడు.ఆ దానా తిన్న కొద్దిసేపటికే ఆవులు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి.ఊపిరాడక ఒకదాని తర్వాత ఒకటి విలవిలలాడుతూ కిందపడిపోయాయి.ఈ ప్రమాదంలో మొత్తం 8 ఆవులు, ఒక దూడ అక్కడికక్కడే మరణించినట్లు రైతు రఘునందన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,చంద్రకళ రాజేందర్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు రవి నాయక్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న లైవ్ అథెంటిఫికేషన్

**అంబర్పేట్ జూన్ 19( జనం సాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలలో వృద్ధాప్య పెన్షన్ ఒకటి, ఈ పథకం కొనసాగింపు కోసం లబ్ధిదారులు లైవ్ అతంటిఫికేషన్ చేసుకోవాలని, అంబర్పేట్ ఉపతాహసిల్దార్ బలరాం తెలిపారుతెలిపారు. ఈ లైవ్ అతంటిఫికేషన్ గడువు ఈ నెల 15 వరకు ముగిసింది,కానీ మొత్తం లబ్ధిదారులు 19279 లకు గాను ఈరోజు వరకు దాదాపు 12,000 మంది లైఫ్ అతంటిఫికేషన్ చేయించుకున్నారు. మిగిలిన వారి కోసం ఈనెల 22 వరకు పొడిగించారు. లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని కోరారు. పెన్షన్ దారుల సౌకర్యం కోసం ఈ ఆదివారం కూడా మండల తహసిల్దార్ కార్యాలయం తెరిచే ఉంటుందని తెలిపారు. కొత్త పెన్షన్ల కోసం అర్జీదారులు కూడా అర్జీలు పెట్టుకోవచ్చని తెలిపారు.

## లాలాగూడలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**సికింద్రాబాద్,జూన్19 (జనంసాక్షి):** లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం..ఉదయం10.15 గంటల సమయంలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి సమీపంలో,రైల్ నిలయం రోడ్ నుంచి మెట్టుగూడ రోడ్డుకు వెళ్లే మార్గంలోని ఫుట్ పాత్ పై ఓ వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు మెయిన్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న లాలాగూడ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కుళ్లిన స్థితిలో కనిపించింది. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లేదా వ్యక్తిగత వస్తువులు లభించ లేదని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని పోలీసులు భద్రపరిచి, అవసరమైన ప్రక్రియలను చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, మృతుడి గుర్తింపు కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## నేరేడ్‌మెట్ సిఐగా వెంకటయ్య బాధ్యతలు




**మల్కాజిగిరి జూన్ 19(జనంసాక్షి) :** నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ నూతన సి ఐ వెంకటయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా భద్రత కోసం సిబ్బందితో కలిసి సమర్థవంతంగా పనిచేస్తానని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు స్థానికుల సహకారం అవసరమని పేర్కొన్నారు.



## నూనె, గ్యాస్ లేకుండా ఆరోగ్యకరమైన వంటల పోటీలు

**మహిళలను అభినందించిన వద్దేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్ పల్లి జూన్ 19(జనంసాక్షి ):** బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో నూనె, గ్యాస్ వినియోగం లేకుండా ఆరోగ్యకరమైన వంటల పోటీలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన కార్యక్రమాల్లో భాగంగా జరిగిన ఈ పోటీల్లో సుమారు 40 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వద్దేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో ఉపయోగపడతాయని రాజేశ్వరరావు పేర్కొన్నారు. పోటీల్లో విజేతలకు ఎలక్ట్రిక్ కుక్కర్లు, రైస్ కుక్కర్లు, కెటిల్స్ తదితర బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీశైలం జాతీయ రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలి

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి**

**మహేశ్వరం,జూన్ 19(జనంసాక్షి) :** శ్రీశైలం జాతీయ రహదారి 765 తుక్కుగూడ నుంచి డిండి వరకు నాలుగు వరుసలుగా విస్తరించే రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహ రెడ్డి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం ఉన్న రెండు వరుసల రహదారి వల్ల ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు.నాలుగు వరుసల రోడ్డు నిర్మాణ పనులను ఆలస్యం చేయకూడదన్నారు. ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షను నెరవేర్చాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బొక్క నర్సింహ రెడ్డి తెలిపారు.

## 'ఎస్ఐఆర్' ప్రక్రియపై బిఎల్ఓలు,బిఎల్ఎలకు శిక్షణ తరగతులు

**తలకొండపల్లి తహసిల్దార్ కే. రమేష్**



**తలకొండపల్లి జూన్19 (జనంసాక్షి):** పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ "ఎస్ఐఆర్" ప్రక్రియను పక్కగా నిర్వహించాలని తలకొండపల్లి తహసిల్దార్ కే రమేష్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం తలకొండపల్లి తహసీల్దార్ కే.రమేష్ అధ్యక్షతన బీఎల్ఓలకు 'ఎస్ఐఆర్‌పై' అవగాహన సదస్సు నిర్వహించారు.కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్)పై రైతు వేదికలో వివిధ పార్టీల నాయకులు,బిఎల్వోలు,బిఎల్ఏలు,శిక్షణ అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నట్లు తహసీల్దార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ నెల 25వ తేదీ నుంచి బూత్ లెవల్ ఆఫీసర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు.ఓటర్లు వాటిని పూర్తిగా నింపి బీఎల్ఓలకు నేరుగా లేదా బూత్ లెవల్ ఏజెంట్లకు సమర్పించవచ్చని పేర్కొన్నారు.పారదర్శకంగా,తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.బూత్ లెవల్ లో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న బివిఎల్ఓ,లను వారు అభినందించారు.ప్రభుత్వం గుర్తించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన వారి పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చుతామని తెలిపారు.ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారు,ద్వంద్వ ఓటు నమోదులు కలిగిన వారి పేర్లను తొలగిస్తామని పేర్కొన్నారు.18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదు,నివాసం మారిన వారి ఓటును కొత్త ప్రాంతానికి బదిలీ చేసే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని వివరించారు.ప్రతి వ్యక్తికి ఒకే చోట ఓటు కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారి వెంకట్ రమణ రెడ్డి,డిటి.రాజశేఖర్ రెడ్డి,ఆర్ఐలు శ్రావణ్ కుమార్,శ్రీకాంత్,సర్పంచ్‌లు కటికెల శేఖర్ యాదవ్,నాయకులు భక్కి కుమార్,అవంచ నరసింహా రెడ్డి,శ్రీనివాస చారి,రాములు,పేరుమల్ల జంగయ్య,పుట్ట పాండు,రాజేందర్ నాయక్ మరియు బిఎల్ఓలు,బిఎల్ఏలు తదితరులు ఉన్నారు.

## గ్యాస్ సిలిండర్ల కోసం ఎదురుచూపులు

**జనగాంకు సక్రమంగా అందజేయని అంబ భవాని గ్యాస్ నిర్వాహకులు**



**పెద్దేముల్ జూన్19(జనంసాక్షి)** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గ్యాస్ కష్టాలు తప్పడం లేదు. గ్రామాలకు గ్యాస్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దేముల్ మండలంలోని జనగాం గ్రామానికి చెందిన ఎంతో మంది వినియోగదారులు తాండూరులోని అంబ భవాని గ్యాస్ ఏజెన్సీలో కనెక్షన్లు తీసుకున్నారు. అయితే, రాయితీ సిలిండర్, రాయితీ లేని సిలిండర్లను పొందేందుకు వినియోగదారులు ఆపసోపాలు పడుతున్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో ఉన్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తమ కస్టమర్లకు ప్రతి శుక్రవారం సకాలంలో గ్యాస్ ను సరఫరా చేస్తున్నారు. కానీ, తాండూరులోని అంబ భవాని కనెక్షన్ ఉన్నవారు తాము బుక్ చేసుకున్న గ్యాస్ సిలిండర్ పొందేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. గతంలో ప్రతి శనివారం గతంలో జనగాం గ్రామానికి వాహనంలో వచ్చి గ్యాస్ సరఫరా చేసేవారు. అయితే, ప్రస్తుతానికి గ్రామానికి నెలల తరబడి గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రస్తుతం నెలకు ఒకసారి కూడా గ్యాస్ సరఫరా చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వినియోగదారులకు సరైన సమయంలో గ్యాస్ సరఫరా చేయాల్సిన అంబ భవాని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో తాండూరులో గ్యాస్ కనెక్షన్ ఉన్నటువంటి వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి కనీసం నెలలో రెండు సార్లు అయినా జనగాం గ్రామానికి గ్యాస్ సరఫరా చేసే చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



## ఎస్ఐఆర్ కార్యక్రమంపై బీజేపీ బీఎల్ఏల సమావేశం

**రాజేంద్రనగర్,జూన్19(జనంసాక్షి) :** ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమంపై శుక్రవారం భాజపా ఆధ్వర్యంలో బీఎల్ఏల సమావేశం నిర్వహించారు. మణికొండ డివిజన్127లో జరిగిన ఈ సమావేశంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై నాయకులు అవగాహన కల్పించారు. బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ ఐడీలోని వివరాల సవరణ, డబుల్ ఓట్ల తొలగింపు, ఒకే డోర్ నంబర్‌కు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు వంటి ప్రక్రియలు చేపడతారని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. అంజన్ కుమార్ గౌడ్, మణికొండ డివిజన్ అధ్యక్షుడు బి. రవికాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు చిలుకూరి బీరప్ప, మాజీ కార్పొరేటర్ వందన తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ఉప్పల్, జూన్ 19 ( జనం సాక్షి ) :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకానగర్, రామంతాపూర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకానగర్ చౌరస్తా మరియు రామంతాపూర్ మెయిన్ రోడ్డులో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి రాహుల్ గాంధీ దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.



## పేద విద్యార్థినులకు పదో తరగతి వరకు ఉచిత విద్య

**మల్కాజిగిరి జూన్ 19 (జనంసాక్షి) :** ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేని ఇద్దరు పేద విద్యార్థినులకు 'మానవసేవే మాధవసేవ' గ్రూప్ అండగా నిలిచింది. మల్కాజ్‌గిరి ఇందిరా నెహ్రూ నగర్‌కు చెందిన రిషిత 6వ తరగతి, లాస్య 1వ తరగతి సర్వోదయ పాఠశాలలో చదువుతున్నారు. కుటుంబ పరిస్థితుల వల్ల వారి చదువు భారం కావడంతో, స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మరియు సభ్యులు స్పందించారు. విద్యార్థినుల వార్షిక ఫీజుల నిమిత్తం 13 వేల ఆర్థిక సహాయాన్ని పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ.విద్యార్థినులు ఎలాంటి ఆటంకం లేకుండా చదువుకునేందుకు వీలుగా పదో తరగతి వరకు అయ్యే విద్యా ఖర్చులన్నింటినీ తమ గ్రూప్ భరిస్తుందని ప్రకటించారు. పేదరికం వల్ల ఏ చిన్నారి చదువుకు దూరం కాకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు మహమ్మద్ రషీద్, అనిత, రాధిక తదితరులు పాల్గొన్నారు. గ్రూప్ సభ్యుల మానవత్వానికి విద్యార్థినుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాహుల్ గాంధీ జన్మ దినోత్సవం.. 2,000 అరటిపండ్ల పంపిణీ

**శామీర్ పేట్, జూన్ 19(జనం సాక్షి ) :** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజిక సేవా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శామీర్ పేట్ డివిజన్‌లో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు సుమారు 2,000 అరటిపండ్లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం శామీర్‌పేట్, తూంకుంట, దేవరయాంజాల్, బొమ్మరాసిపేట్,బాబాగూడ,ఉప్పరపల్లి, పోతాయి పల్లి,సింగాయిపల్లి, మందాయి పల్లి, అంతాయిపల్లి గ్రామాల్లోని 4 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,9 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. విద్యార్థు లకు పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో అరటి పండ్ల పంపిణీ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని సేవా కార్య క్రమాల ద్వారా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను కాంగ్రెస్



పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కె.మీనా కుమారి, మాజీ కౌన్సిలర్ ఎస్.మధు సూదన్ రెడ్డి,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్ గౌడ్,వి.అశోక్, మాజీ సర్పంచ్‌లు బి.కిషోర్ యాదవ్,ఎ.నాగేశ్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు ఎస్.ఇంద్ర, డి.సాయిబాబా, మాజీ ఉపసర్పంచ్ టి.శంకర్ గౌడ్,మాజీ శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పి.లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్త వి.మురళి గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పి.ధర్మారెడ్డి, టి.ఆర్.రవీందర్ గౌడ్, ఎం.అంజనేయులు, టి.శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఆనంద్, ఎస్.బాల్‌రాజు, పి.అశోక్,ఆర్.శ్రీనివాస్ యాదవ్, టి.మురళి గౌడ్,మహమ్మద్ జాఫర్, వి.శేషాంత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.రమేశ్, కాంగ్రెస్ నాయకులు ఎస్. వేణుగోపాల్ రెడ్డి,టి.దర్శన్ గౌడ్,సి.బల్వంత్ రెడ్డి,జి.బాబు, ఎం.సాయికుమార్, బలరాం,ఈ.యేసుదాస్,టి. భరత్, బి.కరుణాకర్ రెడ్డి,యు.శ్రావణ్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### జీనోమ్ వ్యాలీ సీఐ గురువయ్య



**శామీర్‌పేట్, జూన్ 19(జనం సాక్షి) :** ఈ నెల 20 శనివారం రోజున మేడ్చల్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్న లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీనోమ్ వ్యాలీ ఇన్స్పెక్టర్ గురువయ్య తెలిపారు. కక్షి దారులు తమకు సంబంధించిన సివిల్ కేసులు, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, చెక్ బౌన్స్, కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రుణాల వివాదాలు, రాజీ ద్వారా పరిష్కరించూ కోవాలని సూచించారు. ఇతర వివాదాలను త్వరితగతిన, సులభంగా పరిష్క రించుకోవాలన్నారు. చిన్న చిన్న తగాదాల నేపథ్యంలో నమోదు అయిన కేసులు, రాజీకి అవకాశం ఉన్న ఇతర కేసులలో ఇరుపక్షాలు మేడ్చల్ కోర్టుకు హాజరై, పరస్పర అంగీకారంతో తమ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. కేసులు ఉన్న ఇరుపక్షాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను శాశ్వతంగా పరిష్కరించు కోవలసిందిగా సీఐ గురువయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. మరింత సమాచారం కోసం ఈ క్రింది నంబర్స్ కి 8712511290, 8712510710 ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**రాజేంద్రనగర్, జూన్19 (జనంసాక్షి) :** కోకాపేట్ గ్రామ పరిధిలోని అల్లు స్టూడియో సమీపంలో సుమారు 45 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న నార్సింగి పోలీసులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సదరు వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు ఇప్పటివరకు తెలియరాలేదని పేర్కొన్నారు. మృతుడి గుర్తింపు లేదా కుటుంబ సభ్యుల వివరాలు తెలిసిన వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌ను లేదా ఏఎస్ఐ సంపత్‌ను 9440018848 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం

**కేశంపేట, జూన్ 19 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని కాకునూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫ్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతి దేవి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రోచ్చారణల నడుమ విద్యార్థులకు గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు చిన్నారుల చేత ఓనమాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు ఆశీర్వాదాన్ని అందించి విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్య జీవితానికి బలమైన పునాది అని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అనుకూలమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడ్డోల్ల రాజు , ఉప సర్పంచ్ జెట్టూరి జయమ్మ నాగిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయురాలు గీత, ఫ్రీ ప్రైమరీ ఉపాధ్యాయురాలు మౌనిక, వార్డు సభ్యులు కోడూరు నర్సింలు, సొంటె జంగయ్య, ఏదిరే శ్రీశైలం, మోటె యాదమ్మ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది లింగం, గోపని భీమయ్య, అంగన్వాడీ టీచర్లు మాధవి,మంజుల, విద్యార్థుల తల్లిదండ్రులు కర్రోళ్ల శ్రీరాములు, సొంటె జగదీశ్వర్, బుడ్డ మల్లేష్, జలీల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**చేవెళ్ల, జూన్ 19 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపల్ పరిధి దేవునిఎర్రవల్లి వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వార్డు కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంఘీ అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన ఈటల



**హయత్ నగర్, జూన్ 19 (జనం సాక్షి) :** ఈ నెల 15వ తేదీన భారతీయ జనతా పార్టీ హయత్‌నగర్ డివిజన్ సీనియర్ నాయకులు కీర్తిశేషులు సంఘీ అశోక్ హార్ట్ స్ట్రోక్‌తో మరణించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, స్థానిక మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు సంఘీ అశోక్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం కలిగిస్తూ, పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం

### అంగన్వాడి పర్యవేక్షకులు జ్యోతి



**బషీరాబాద్, జూన్ 19 (జనం సాక్షి);** అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ఆటలతో పాటలతో విద్యను అందించడం జరుగుతుందని అంగన్వాడి క్షేత్రస్థాయి పర్యవేక్షకులు జ్యోతి వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మూడో నెంబర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అక్షరభ్యాస కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్వాడి క్షేత్రస్థాయి పర్యవేక్షకులు జ్యోతి హాజరై చిన్నారులతో అక్షరాలను దిద్దించారు. ప్రభుత్వం పంపిణీ చేసిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాబయ్య, అంగన్వాడి టీచర్ శోభ, అంగన్వాడీ టీచర్ శాంత పాల్గొన్నారు.

## మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శాంత



**మర్పల్లి జూన్ 19 (జనం సాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శాంత శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ గత కొంతకాలంగా ఇంచార్జి ఎంపీడీవో గా శ్రీనివాస్ కొనసాగారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అవి ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానన్నారు. అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలన్నారు. వికారాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆమె పదోన్నతిపై మర్పల్లి మండల ఎంపీడీవో గా బదిలీ అయ్యారు.



## మర్పల్లిలో విత్తనాలు, ఎరువుల దుకాణాల తనిఖీలు

### కొనుగోలు చేసిన వెంటనే రసీదు తీసుకోవాలి

### ఏవో శ్రీకాంత్, ఉప తహసిల్దార్ పరశురాం

**మర్పల్లి జూన్ 19 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అందేలా అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం మండలంలోని సిరిపురం, తుమ్మలపల్లి, బిల్కల్, నర్సాపూర్, మండల కేంద్రం తో పాటు తదితర గ్రామా ల్లో విత్తన, పురుగుమందుల, ఎరువుల సరఫరా కేంద్రాలను ఏవో కె. శ్రీకాంత్, డిప్యూటీ తహసిల్దార్ పరుశురాం తనిఖీ చేశారు. తనిఖీలలో స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, విక్రయ రికార్డులు పరిశీలించడంతో పాటు నిబంధనల ప్రకారం వ్యాపారం నిర్వహించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. నకిలీ లేదా నాణ్యతలేని వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల కోరిన ఎరువులు విత్తనాల ను మాత్రమే విక్రయించాలని వేరే వాటిని రైతులకు అంటగట్టే ప్రయత్నాలు చేయొద్దని కొనుగోలు చేసిన రైతులు కు తప్పని సరిగా రసీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. రైతులు ఈ రసీదుల ను భద్రపరచుకోవాలనీ రైతులకు సూచించారు. అధీకృత డీలర్ వద్దనే ఎరువులు విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కనకరావు పాల్గొన్నారు.



అమెరికా వాసుల సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాల

## విద్యార్థులకు క్రీడా, విద్యా సామగ్రి పంపిణీ

**ఘట్‌కేసర్, జూన్ 19 ( జనం సాక్షి ):** ఎంఎంసీ ఘట్‌కేసర్ సర్కిల్ 6వ డివిజన్ పరిధిలోని మైసమ్మగుట్ట కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్రీడా, విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లాంగ్ ఐలాండ్, టెక్సాస్ (అమెరికా) వాసుల సౌజన్యంతో బీఆర్ఎస్ నాయకులు అరుణ్, రాజేష్ గౌడ్, బుల్లెట్ గౌడ్ (శివ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్ విద్యార్థులకు క్రికెట్ కిట్, క్యారం బోర్డు, చెస్ బోర్డు, స్కూల్ బ్యాగులు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, సమాజంలోని దాతలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్, శ్రీవాణి, మైసమ్మగుట్ట కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వినాయక పత్రి వనం, నక్షత్ర వనం ఏర్పాటుకు ముఖ్యమంత్రికి వినతి



**హయత్ నగర్, జూన్ 19 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ లోని 116 ఎకరాల అటవీ శాఖ భూమిలో 21 రకాల వినాయక పత్రి వనం, 27 నక్షత్రాల వనం, అలాగే మట్టి గణపతి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌తో కలిసి వనమహోత్సవ కార్యక్రమంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. వినాయక చవితి సందర్భంగా పూజలకు ఉపయోగించే 21 రకాల పత్రిలో ప్రస్తుతం కొద్ది రకాలే భక్తులకు అందుబాటులో ఉన్నాయని, అలాగే 27 జన్మ నక్షత్రాలకు సంబంధించిన ఔషధీయ మొక్కలు కూడా ప్రజలకు సులభంగా లభించడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం, జల కాలుష్య నివారణ లక్ష్యాలతో గుర్రంగూడ అటవీ ప్రాంతంలో ప్రత్యేకంగా వినాయక పత్రి వనం, నక్షత్ర వనాలను అభివృద్ధి చేయాలని కోరారు. పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రతిపాదన ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఔషధ గుణాలు కలిగిన మొక్కల సంరక్షణకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. వినతిపత్రం ప్రతిని తెలంగాణ అటవీ శాఖ ప్రధాన అటవీ సంరక్షణాధికారి ( హెచ్ ఓ ఎఫ్ ఎఫ్) డాక్టర్ సువర్ణకు అందజేయగా, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన మంచి ఆలోచనగా అభినందిస్తూ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం ప్రతినిధులు శ్రీరంగనాథ్, ఈడిగ శ్రీరాములు గౌడ్, యాదా రామలింగేశ్వరరావు, ఆనబత్తుల సత్యనారాయణ, ఇస్మాయిల్ గురూజీ, అఖిల్ భాస్కరుని, గోపాల్ దాస్ రాము, మంగపతిరావు, కె.వి. రమణయ్య, కాంగ్రెస్ నాయకుడు పి. గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసె లేని రాష్ట్రం లక్ష్యం

### గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్

**మర్పల్లి జూన్ 19 (జనం సాక్షి)** పూరి గుడిసె లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లక్ష్యం మనీ కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు యు. రవీందర్, భూచన్ పల్లి గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, కొంశెట్ పల్లి సర్పంచ్, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు రఫీ యొద్దీన్ లు అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని భూచన్ పల్లి గ్రామానికి చెందిన ధనసరి అంజిరెడ్డి ఇందిరమ్మ ఇల్లును వారు రిబ్బన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్పల్లి మండలానికి 525 ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 412 గృహాలను మార్కౌట్ ఇవ్వడం జరిగిందని అందులో 76 గృహాలు నిర్మాణం పూర్తయింది అన్నారు. బీద బడుగు బలహీన వర్గాల కోసం స్థానిక శాసనసభ్యులు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఎల్లవేళలా కృషి చేస్తున్నారని, సొంతిల్లు లేని ప్రతి ఒక్కరికి



ఇందిరమ్మ గృహం మంజూరు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మోరంగపల్లి సురేష్, ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి




## మండల విద్యాధికారి వెంకటేశం ఆకాంక్ష

**రాజేంద్రనగర్,జూన్19(జనంసాక్షి) :** విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాధికారి వెంకటేశం ఆకాంక్షించారు. శుక్రవారం కోకాపేట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ఒకటవ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభ్యాసానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గంగిడి శివారెడ్డి, దుర్గేష్ యాదవ్, గోపాల విజయ్ బాబు, మాజీ సర్పంచ్ యాదగిరి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఉపాధ్యాయులు రాములు, హీర్య, అర్చన, గీత, అఖిలాండేశ్వరి, గాయత్రి, రేష్మ, రాధిక, రూప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

ఎంసిపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి

**శామీర్‌పేట్, జూన్ 19 (జనంసాక్షి) :**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి అధ్యక్షతన శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జాంరవి మాట్లాడుతూ.. రాబోయే రోజులలో వర్షాకాలం కాబట్టి ఎలాంటి సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, తాగునీరు మరియు ఇతర అంశాల గురించి సమావేశంలో చర్చించారు . ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే అధికారులు స్పందించి వాటిని పరిష్కరించాలని అన్నారు. జనరల్ ఫండ్ నుండి ఈ సంవత్సరానికి గాను ప్రతి వార్డ్ కి 5 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు . మొదటి ఫేస్ లో 2,50,000 వేల రూపాయలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుందని సమా వేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్.వెంకట గోపాల్, వైస్ చైర్మన్ మోర్సుబాయ్ శశిరేఖ, కౌన్సిలర్లు ర్యాకల నీరజ్ గౌడ్, ముద్దం పాపిరెడ్డి, వంగ ప్రియాంకరెడ్డి, చిన్న లచ్చ సరిత , గిరిపల్లి రమేష్,గిరిపల్లి జ్యోతి, మెర్పటి గోవర్ధన్ రెడ్డి, పెద్దిరెడ్డి శ్రీలత, దోసకాయల లత, రాజీగాళ్ల లత, పులి ప్రభాకర్, ఆది అజయ్ కుమార్, కొంపల్లి మాధవి, మ్యాడబోయిన మౌనిక, కొల్లాస్ రాజు, చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, గూడ జంగారెడ్డి, గొంది శ్రావణి, బొమ్మలపల్లి మల్లేష్, గుండ్లపల్లి మహేశ్వరిలు,అధికారులు ఆర్వో హర్షద్, మేనేజర్ ఉషా, టీపీవో మహేష్ చంద్ర కాంత్, ఆర్ ఐ లు రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, డిఈ స్ఫూర్తి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, మల్లికార్జున్, ఏటీపీవో దేవేందర్, సుభాష్ లు పాల్గొన్నారు.



ఆపరేషన్ "విద్యాశాఖ ఫరూఖ్ నగర్ మండల విద్యాధికారి ఆధ్వర్యంలో

# సుమారు 50 మంది చిన్నారుల గుర్తింపు

## రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని బివిరావు నగర్ పౌల్ట్రీ ఫామ్‌లలో ఎంఈఓ పర్యటన

**జనంసాక్షి (ఫరూఖ్ నగర్ ) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని బివి.రావు నగర్ పౌల్ట్రీ ఫార్మ్స్ రైస్ మిల్లులలో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీల పిల్లలు బడికి పోకుండా ఉంటున్న సుమారు 50 మంది చిన్నారులను ఫరూఖ్ నగర్ మండల విద్యాశాఖ అధికారి టి.మనోహర్,ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి పర్యటించి గుర్తించారు బడికి పోకుండా ఇంటివద్దే కాలయాపన చేస్తు విద్యను నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఆ చిన్నారులను బడికి పంపించే విధంగా వారిని చైతన్యపరిచి బడికి పంపాలని తల్లితండ్రులకు సూచించారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులకు స్కూలు యూనిఫార్మ్స్ పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందని దిన్ని తల్లిదండ్రులు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, యూటీఎఫ్ నాయకులు నర్సింలు గౌడ్, బిజిలీ సత్యం,టిపిఆర్టీయూ నాయకులు జేసీ వెంకటయ్య, తిరుమలయ్య,పతంజలి, ఆంజనాయక్,చంద్రశేఖర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

**చాక్ లెట్ తీసుకొండి బడికి రాండి**

చిన్నారులకు చాక్ లెట్ ఇస్తూ బడికి రావాలని విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను చైతన్యపరిచారు ఫరూక్ నగర్ మండల విద్యాశాఖ అధికారి టి.మనోహర్ కాసేపు విద్యార్థులతో క్రికెట్ ఆడుతూ ఆనంద పరిచారు.



# అల్కాపూర్‌లో గ్యాస్ సిలిండర్ పేలుడు

## మహిళకు గాయాలు

**రాజేంద్రనగర్, జూన్19(జనంసాక్షి) :** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్, రోడ్ నెం. 9లో ఉన్న ఓ ఇండిపెండెంట్ హౌస్ మూడో అంతస్తులో శుక్రవారం ఎచ్చి గ్యాస్ సిలిండర్ పేలింది. పేలుడు ధాటికి బాల్కనీ గోడ కొంత భాగం కూలిపడి ఇంట్లో నివాసముంటున్న గీత (40) కాళ్లపై శిథిలాలు పడటంతో ఆమెకు గాయాలయ్యాయి. వెంటనే భూమి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనకు గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

# శంషాబాద్‌లో యువతి అదృశ్యం



**శంషాబాద్,జూన్19(జనం సాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 22 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది.రషీద్‌గూడలో నివాసం ఉంటూ ఎంఎటీసీ కంపెనీలో కూలీగా పనిచేస్తున్న గరిమా బోరా ఈ నెల 18న ఇంటి నుంచి కనిపించకుండా పోయింది. కడుపు నొప్పి కారణంగా పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్న ఆమె, సాయంత్రం కుటుంబ సభ్యులు తిరిగి వచ్చేసరికి కనిపించలేదు. ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో కుటుంబ సభ్యులు బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. గత కొద్ది రోజులుగా పోదుమ్ అనే వ్యక్తితో తరచూ ఫోన్‌లో మాట్లాడుతున్న నేపథ్యంలో అతనిపై అనుమానం ఉందని యువతి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డాక్టర్స్ కాలనీలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం

**పోచారం , జూన్ 19 ( జనం సాక్షి ):** పోచారం ఐటీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది. మధ్యాహ్నం ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని డయల్-100కు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి రోడ్డుపక్కన అపస్మారక స్థితిలో కనిపించాడు. వెంటనే 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు ఘటనాస్థలికి చేరుకుని పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు ముదురు నీలం రంగు చుక్కల డిజైన్ ఉన్న షర్టు, నీలం రంగు ట్రాక్ ప్యాంటు ధరించి ఉన్నాడు. అతడు సుమారు 5.6 అడుగుల ఎత్తు కలిగి ఉండగా, నలుపు-తెలుపు రంగు గడ్డం, జుట్టు ఉన్నట్లు గుర్తించారు. స్థానికుల విచారణలో మృతుడు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ రోడ్లపైనే జీవనం సాగించేవాడని తెలిసింది. అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి గుర్తింపు కోసం చర్యలు కొనసాగుతున్నాయి.



# బంట్వారం ఎస్ఐఆర్‌పై బిఎల్ఓ లకు అవగాహన



**బంట్వారం జూన్ 19 (జనం సాక్షి) :** బంట్వారంలోని తహశీల్దార్ కార్యా లయంలో బి ఎల్ఓ లకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ ఐ ఆర్ పై డీఆర్వో స్వర్ణలత డిప్యూటీ తహశీల్దార్ మహేశ్తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని అన్నారు.అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌకూర్‌లో మరో నిండు ప్రాణం బలి

- బ్రైట్ వ్యూ జంక్షన్‌లో వృద్ధుడి దుర్మరణం
- నాలుగేళ్లలో 14 మంది మృతి.. 'మృత్యు కూడలి'గా మారిన జంక్షన్
- శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్





**అల్వాల్, జూన్ 19 (జనం సాక్షి):** కౌకూర్ బ్రైట్ వ్యూ-ఫార్చ్యూన్ అవెన్యూ జంక్షన్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. కుమార్తెను యాప్రాల్‌లో దింపి తిరిగి ఇంటికి వస్తున్న 64 ఏళ్ల వృద్ధుడు వరకాల స్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వరుస ప్రమాదాలతో ఈ కూడలి భద్రతపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీకి చెందిన స్వామి శుక్రవారం తన కుమార్తెను యాప్రాల్‌లో దింపి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. బ్రైట్ వ్యూ సమీపంలో ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీ వైపు కుడి మలుపు తిరుగుతున్న సమయంలో జవహర్‌నగర్ వైపు నుంచి వచ్చిన బుల్లెట్ బైక్ ఆయన వాహనాన్ని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన స్వామి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

బ్రైట్ వ్యూ-ఫార్చ్యూన్ అవెన్యూ జంక్షన్‌లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేళ్లలో ఇదే ప్రాంతంలో సుమారు 14 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని పేర్కొంటున్నారు. రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు, అనధికారిక ఇంటర్నెట్ పోల్స్, తగిన వీధి దీపాల లేమి, అధిక వేగంతో ప్రయాణించే వాహనాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రమాదాల నేపథ్యంలో మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ ఆ ప్రాంతంలో తరచూ జరుగుతున్న ప్రమాదాలు, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

జోనల్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను స్థానచలనం చేయడం లేదా తొలగించడం, శాస్త్రీయ ప్రమాణాలతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, ఫార్చ్యూన్ అవెన్యూ, గ్రీన్‌వుడ్స్, ఆర్క్ కాలనీలకు సురక్షిత డైవర్షన్ మార్గాలు కల్పించడం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను బలోపేతం చేయాలని ఆదేశించారు. భరత్‌పేట్ సర్కిల్ నుంచి కార్గిల్ గేట్ హనుమాన్ దేవాలయం వరకు ఉన్న అనధికారిక విద్యుత్, ఇంటర్నెట్ పోల్స్ తొలగించడం, తగిన వీధి దీపాల ఏర్పాటు ద్వారా రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపర్చాలని సూచించారు.

ప్రతి ప్రమాదం అనంతరం పరిశీలనలు, హామీలతో సరిపెట్టకుండా శాశ్వత భద్రతా చర్యలు అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రమాదాలకు దారితీసే మౌలిక సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని తుడిమెల్ల మల్లికార్జున్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడ్డు శ్రీనివాస్ యాదవ్, బాల్ రెడ్డి, శివరాజ్, అల్లి మల్లేష్, అల్లి పండు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిబంధనల ఉల్లంఘనపై చర్యలు

- చేవెళ్లలో ప్రత్యేక తనిఖీలు.. 8 వ్యాపార సంస్థలకు జరిమానా
- రూ.36,500 జరిమానా నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం

**చేవెళ్ల, జూన్ 19 (జనంసాక్షి) :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనతో పాటు వ్యాపార సంస్థల్లో నిబంధనల అమలుపై రాజీ ఉండదని మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి స్పష్టం చేశారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బాలాజీ ట్రేడర్స్, మల్లికార్జున ప్లాస్టిక్, అయ్యప్ప పేపర్ ప్లేట్స్, శ్రీ విజయదుర్గ వైన్స్, వీరేశం ట్రేడర్స్, గణపతి మెడికల్, వాసవి కిరాణం, శ్రీ బాలాజీ కిరాణం, లక్కీ బేకరీ, సాయి శ్రీనివాస కిరాణం, బాలాజీ రామేశ్వర్ స్వీట్స్, అభిరుచి దాబా, ఆగ్ర మిఠాయి బండార్, మైత్రి రెస్టారెంట్‌లలో పారిశుధ్యం, ప్లాస్టిక్ నిషేధం, ట్రేడ్ లైసెన్స్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ సంచులు విక్రయించడం, పారిశుధ్య లోపాలు గుర్తించిన 8 వ్యాపార సంస్థలపై మొత్తం రూ.36,500 జరిమానా విధించి నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ యాదగిరి మాట్లాడుతూ... ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, గడువు ముగిసిన వారు వెంటనే పునరుద్ధరించుకోవాలని సూచించారు. హోటళ్లు పరిశుభ్రత ప్రమాణాలు పాటించి నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొంటూ, రానున్న రోజుల్లోనూ ప్రత్యేక తనిఖీలు కొనసాగించి ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్లు నరేందర్, ఉమేందర్ సింగ్, వెంకటేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాల్లో మనశ్శాంతి ప్రశాంతత

- రాష్ట్ర బిఆర్ఎస్ కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి
- కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం
- హిమాయత్ నగర్ సోమేశ్వర ఆలయంలో కళ్యాణ మహోత్సవం

**మొయినాబాద్ జూన్ 19 (జనం సాక్షి):** దేవాలయాల్లో మనశ్శాంతి ప్రశాంతత మానవుల్లో కలుగుతుందని రాష్ట్ర బి ఆర్ఎస్ కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంఘర్ మల్లేష్ లు పేర్కొన్నారు శుక్రవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో గల సోమేశ్వర ఆలయంలో వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ చైర్మన్ జంగం యాదవ్ సభ్యులు శివరాజ్ రాజోలు కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పేద పండితులు నిర్వహించిన పార్వతి సమేత సోమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మంత్రోత్సర్ణాల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో పచ్చని మామిడి తోరణాలు రంగురంగుల పూల అలంకరణలో ఆలయాన్ని అలంకరించి వేదికపై పార్వతి పరమేశులను ఏర్పాటు చేసి కళ్యాణాన్ని జరిపించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాలతో పాటు హిమాయత్ నగర్ లోని మహిళలందరూ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు దీంతో పార్వతి సమేత సోమేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా తిలకించారు వేదపండితులు వేదమంత్ర చరణాలతో పార్వతి పరమేశ్వరుల వారి కళ్యాణోత్సవాన్ని వివరిస్తూ తెల్పడంతో ఎంతో వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి అనంతరెడ్డి సంఘం మల్లేష్ తదితరులు పాల్గొని వారు మాట్లాడుతూ దేవాలయాల్లో మానవుని మనశ్శాంతి కలుగుతుందని అన్నారు భక్తితో ప్రజలు ఉన్నప్పుడే క్రమశిక్షణతో ఎంతో ఎదుగుతారని తెలిపారు అందుకే సనాతన ధర్మం దీనికి నిదర్శనమని అన్నారు భక్తులు నిత్యం దేవుని ఆరాధించినప్పుడే మానవునిలో మంచి మార్గం ఏర్పడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజయ్య గణేష్ రాష్ట్ర అధ్యక్షురాలు కుమ్మరి మంజుల శివరాజ్. నాయకులు శాంతి యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి విట్టల్ మాల స్వామి ముదిగొండ రవి యాదవ్ మహిళలుభక్తులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దర్గాలో ప్రత్యేక దువా

**తెలంగాణ కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ యం.డి. రియాజ్ ఆధ్వర్యంలో వేడుకలు**



**పెద్దేముల్ జూన్ 19(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని బీదర్ జిల్లాలోని గౌడ్ వాడిలో గల ప్రముఖ హజ్రత్ సయ్యద్ ఇస్మాయిల్ షా ఖాద్రి (రహ్మతుల్లా అలైహి) దర్గా షరీఫ్‌లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసిసి) మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ యం.డి. రియాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన దేశ ప్రధాని కావాలని దర్గాలో ప్రత్యేకంగా దువా చేశారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం వర్ధిల్లాలన్నా, మైనార్టీల హక్కులు కాపాడబడాలన్నా రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా యం.డి. రియాజ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని పీఠాన్ని అధిష్టించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, దర్గా కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



### సామాజిక న్యాయం కోసం


# రాహుల్ గాంధీ నిరంతర పోరాటం

**దేవర సమతావెంకట్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**

**చేవెళ్ల, జూన్ 19 (జనంసాక్షి):** ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్లలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంపిణీ చేశారు. యువత, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన నిరంతరం గళం వినిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగ స్ఫూర్తితో ప్రజాసేవ కొనసాగిస్తున్నారని తెలిపారు. సమానత్వం, సోదరభావం, సమ సమాజ నిర్మాణమే ఆయన ఆశయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజఆగి రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణానాయక్, మద్దెల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పడాల రాములు, రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, నాయకులు లియాకత్, నడిమొల్ల శంకర్, అత్తెల్లి రవీందర్ రెడ్డి, ఖదీర్ హుస్సేన్, అబ్దుల్ గని, మహేష్, వేణు పాల్గొన్నారు.

# ఐటీ సంస్థలతో వర్షాకాల సంసిద్ధత, ట్రాఫిక్ నిర్వహణపై సమీక్ష

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సీఎంసీ కమిషనర్ సృజన
- బస్సు సర్వీసులు పెంచి, పీక్ అవర్ ట్రాఫిక్ తగ్గించాలి
- మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి
- సమన్వయంతో సురక్షిత ప్రయాణాలు





**శేరిలింగంపల్లి, జూన్ 19 (జనం సాక్షి):** వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని వివిధ ఐటీ సంస్థలతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సీఎంసీ కమిషనర్ సృజన పర్యవేక్షణలో శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రముఖ ఐటీ సంస్థలు, బిజినెస్ పార్కులు, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం జరిగింది. భారీ వర్షాల సమయంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, ఉద్యోగుల ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా చేయడం కోసం చేపట్టాల్సిన చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉద్యోగుల కోసం సంస్థలు నిర్వహించే బస్సు సర్వీసులను పెంచడం, మెట్రో, ప్రజా రవాణా సేవల వినియోగాన్ని ప్రోత్సహించడం, వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించడం వంటి సూచనలు చేశారు.

ఉద్యోగుల షటిల్ సర్వీసుల విస్తరణ, లాగిన్-లాగౌట్ సమయాల సమీక్ష, అవసరమైన చోట్ల దశలవారీ కార్యాలయ సమయాల అమలు ద్వారా పీక్ అవర్ ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించాలని సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వర్షాకాలంలో ట్రాఫిక్ అంతరాయాల సమయంలో సమన్వయం, ముందస్తు ప్రణాళికల ప్రాముఖ్యతను వివరించారు. సీఎంసీ కమిషనర్ సృజన ప్రధాన ఐటీ కారిడార్లలో కొనసాగుతున్న మరియు పెండింగ్‌లో ఉన్న వర్షాకాల మౌలిక వసతుల పనులను సమీక్షించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సాఫీ ట్రాఫిక్ నిర్వహణ, సురక్షిత ప్రయాణం, సమర్థవంతమైన సంసిద్ధత కోసం పౌర సంస్థలు, ట్రాఫిక్ విభాగం, పరిశ్రమల ప్రతినిధుల మధ్య సమన్వయం అత్యంత అవసరమని సమావేశంలో నొక్కి చెప్పారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి




## మండల విద్యాధికారి వెంకటేశం ఆకాంక్ష

**రాజేంద్రనగర్,జూన్19(జనంసాక్షి) :** విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాధికారి వెంకటేశం ఆకాంక్షించారు. శుక్రవారం కోకాపేట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ఒకటవ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభ్యాసానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గంగిడి శివారెడ్డి, దుర్గేష్ యాదవ్, గోపాల విజయ్ బాబు, మాజీ సర్పంచ్ యాదగిరి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఉపాధ్యాయులు రాములు, హీర్య, అర్చన, గీత, అఖిలాండేశ్వరి, గాయత్రి, రేష్మ, రాధిక, రూప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వదినమ్మా.. చీర సారే తీసుకోండి





**ఇందిరమ్మ చీరతో ఇంటి నుండి బయలుదేరండి..**

**తమ్ముడికి ఇంకేమైనా సలహాలు ఇవ్వండి..**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి లేఖ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)**

ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఇటీవల తరచుగా ఎక్కడికి వెళ్లిన మీరు మాట్లాడుతున్నారు.. అందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రి మీ తమ్ముడికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను .. ఆడబిడ్డలందరికీ అన్న తమ్ముడిగా పంపే చీర సారే మీకు పంపిస్తారు.. వారు పంపించిన ఇందిరమ్మ చీర ధరించి ఇంటి నుంచి బయలుదేరండి.. బయటికి వచ్చి బస్సు ఎక్కి మీరు కావలసిన చోట దిగండి.. మహాలక్ష్మి పథకం కింద ఆధార్ కార్డు చూపిస్తే బస్సులో మిమ్మల్ని ఒక్క రూపాయి కూడా ఎవరు అడగరు. ఒకవేళ రేషన్ కార్డు ఉంటే బస్సు దిగగానే రేషన్ దుకాణానికి వెళ్లండి. అక్కడ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించే సన్న బియ్యం కూడా తీసుకోండి. అదే మార్గంలో మహిళా సంఘాలను కలవండి. అవసరమైతే అందులో చేరి ఇందిరామ్మ మహిళల పథకం కింద ఒక్కో సంఘానికి వడ్డీ లేకుండా అందిస్తున్న రూపాయలు 10 లక్షల రుణ సదుపాయాలు ఉపయోగించుకోవచ్చు. మీకు సంబంధించిన వారు ఎవరైనా ఆడబిడ్డ పెళ్లి చేస్తే కళ్యాణ లక్ష్మి కింద ఇస్తున్న లక్ష 16 వేల రూపాయల చెక్కు ఇప్పించండి. వారికి ఒకవేళ గృహ వసతి లేనిపక్షంలో ఇప్పటికే తొలివిడత పూర్తయినందున ఆడబిడ్డ పేరునే రానున్న రెండో విడత జాబితాలో ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి. సాయంత్రం ఇంటికి చేరాగా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు అందుతున్న ఉచిత విద్యుత్తుతో టీవీ ఫ్యాన్ ఆన్ చేసి కాసేపు విశ్రాంతి తీసుకోండి. తర్వాత వంట గదిలో మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే వస్తున్న ఎల్పిజి గ్యాస్ సిలిండర్‌పై ఇష్టమైన వంటలు కూడా తయారు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇలా పథకాల విషయంలో అవగాహన లేకున్నా అనుమానం కలిగిన ఎక్కడికి వెళ్లి స్వయంగా పరిశీలించి అర్హత కలిగి ఉంటే మీరు లబ్ధి పొందండి. అప్పుడు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయా లేదా అనే విషయంలో మీకు స్పష్టత వస్తుందని ఆశిస్తున్నాను. ఇదే కాకుండా ప్రజలకు మంచి చేసే విషయంలో మీరు ఇంకా ఏమైనా సలహాలు ఇచ్చినా వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లాను అని విజ్ఞప్తి చేస్తున్నా అంటూ బిఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి లేఖ రాశారు.




# అల్కాపూర్‌లో గ్యాస్ సిలిండర్ పేలుడు

## మహిళకు గాయాలు

**రాజేంద్రనగర్, జూన్19(జనంసాక్షి) :** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్, రోడ్ నెం. 9లో ఉన్న ఓ ఇండిపెండెంట్ హౌస్ మూడో అంతస్తులో శుక్రవారం ఎచ్చి గ్యాస్ సిలిండర్ పేలింది. పేలుడు ధాటికి బాల్కనీ గోడ కొంత భాగం కూలిపడి ఇంట్లో నివాసముంటున్న గీత (40) కాళ్లపై శిథిలాలు పడటంతో ఆమెకు గాయాలయ్యాయి. వెంటనే భూమి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనకు గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

# శంషాబాద్‌లో యువతి అదృశ్యం



**శంషాబాద్,జూన్19(జనం సాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 22 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. రషీద్‌గూడలో నివాసం ఉంటూ ఎంఎటీసీ కంపెనీలో కూలీగా పనిచేస్తున్న గరిమా బోరా ఈ నెల 18న ఇంటి నుంచి కనిపించకుండా పోయింది. కడుపు నొప్పి కారణంగా పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్న ఆమె, సాయంత్రం కుటుంబ సభ్యులు తిరిగి వచ్చేసరికి కనిపించలేదు. ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో కుటుంబ సభ్యులు బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. గత కొద్ది రోజులుగా పోదుమ్ అనే వ్యక్తితో తరచూ ఫోన్‌లో మాట్లాడుతున్న నేపథ్యంలో అతనిపై అనుమానం ఉందని యువతి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డాక్టర్స్ కాలనీలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం

**పోచారం , జూన్ 19 ( జనం సాక్షి ):** పోచారం ఐటీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది. మధ్యాహ్నం ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని డయల్–100కు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి రోడ్డుపక్కన అపస్మారక స్థితిలో కనిపించాడు. వెంటనే 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు ఘటనాస్థలికి చేరుకుని పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు ముదురు నీలం రంగు చుక్కల డిజైన్ ఉన్న షర్టు, నీలం రంగు ట్రాక్ ప్యాంటు ధరించి ఉన్నాడు. అతడు సుమారు 5.6 అడుగుల ఎత్తు కలిగి ఉండగా, నలుపు–తెలుపు రంగు గడ్డం, జుట్టు ఉన్నట్లు గుర్తించారు. స్థానికుల విచారణలో మృతుడు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ రోడ్లపైనే జీవనం సాగించేవాడని తెలిసింది. అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి గుర్తింపు కోసం చర్యలు కొనసాగుతున్నాయి.



# బంట్వారం ఎస్ఐఆర్‌పై బిఎల్ఓ లకు అవగాహన



**బంట్వారం జూన్ 19 (జనం సాక్షి) :** బంట్వారంలోని తహశీల్దార్ కార్యా లయంలో బి ఎల్ఓ లకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ ఐ ఆర్ పై డీఆర్వో స్వర్ణలత డిప్యూటీ తహశీల్దార్ మహేశ్తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని అన్నారు. అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.